క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్ష్మణచాంద: సాధారణ మరమ్మతుల్లో భాగంగా మండలంలోని పీచర, పార్‌పెల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మహేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఓటరు జాబితా ప్రదర్శన



బోరిగాంలో జాబితా ప్రదర్శిస్తున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని బోరిగాంతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఓటరు జాబితా ప్రదర్శించినట్లు తహసీల్దార్ శ్రీలత తెలిపారు. శుక్రవారం(స్వీప్)సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పులు, చేర్పులపై బీఎల్‌ఓల చేత అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, బీఎల్‌ఓలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

లక్ష్మణచాంద: ఇటీవల నిర్వహించిన అండర్ –14 జోనల్‌స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా జట్టు క్రీడాకారులకు లక్ష్మణచాంద వీడీసీ సభ్యులు క్రీడా దుస్తులను అందజేశారు. జట్టులోని 15 మందికి రూ.15వేల విలువైన క్రీడా దుస్తులను అందించినట్లు వీడీసీ సభ్యుడు అట్ల చిన్న రాంరెడ్డి తెలిపారు.

నారు కొనలను తుంచి నాటు వేసుకోవాలి

ఖానాపూర్: నారు కొనలను తుంచి అదేరోజు నాటు వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆసం రవి అన్నారు. శుక్రవారం మండలంలోని సత్తన్‌పల్లి, తదితర గ్రామాల్లో వరినార్లను ఏవో పరిశీలించి మాట్లాడారు. నారు కొనలపై కాండం తొలుచు, తల్లి రెక్కల పురుగులు గుడ్లు పెడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు గమనించి నాట్లు వేసే ఐదు రోజుల ముందు వరినారుకు సరిపోయే జీ కాటాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు చల్లుకోవాలని సూచించారు. వారి వెంట ఏఈవో రాకేశ్, రైతులు ఉన్నారు.

30 మంది రక్తదానం

కడెం: మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో నవయువశివ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గైక్వాడ్ శశిపాల్ పాటిల్ జ్ఞాపకార్థం శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది దానం చేసిన రక్తం యూనిట్లను రెడ్‌క్రాస్ సిబ్బందికి అందించారు. అనంతరం యువజన సంఘ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యువకులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడు తిరుపతి, ప్రేమ్‌కుమార్, శేఖర్, మహేశ్ తదితరులు ఉన్నారు.

బీరయ్య దేవుని పండుగ



పూజలు చేస్తున్న భక్తులు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో శుక్రవారం బీరయ్య దేవుని పండుగను కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మొక్కులు చెల్లించి పూజలు చేశారు. పూజారి బొగొండ వీరయ్య, పెద్ది నర్సయ్య, పెద్ది రాజన్న, బొగొండ రాజన్న, కడారి మల్లయ్య, మల్లేశ్, ఎగుర్ల కొమురయ్య తదితరులు ఉన్నారు.

అక్షింతలు పంపిణీ

తానూరు: మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో శుక్రవారం కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలను పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీరాముని చిత్రపటంతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో భజనమండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఒకటో వార్డు పరిధి గాంధీనగర్‌లో అయోధ్య రాములోరి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కౌన్సిలర్ కావలి సంతోష్, నాయకులు బాబన్న, నారపాక నర్సయ్య, రాజేశ్వర్, త్రివేందర్, రాజు, శివ, నాగరాజు తదితరులున్నారు. బీర్నందిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఎనగందుల రవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

లింగా గ్రామంలో..

భైంసారూరల్: మండలంలోని లింగా గ్రామంలో శుక్రవారం శ్రీరాములోరి అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో పూజల అనంతరం ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గణేశ్ తదితరులు ఉన్నారు.

వివేకానందుడికి నివాళి

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుడి విగ్రహం, చిత్రపటాలకు వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత నరేంద్రుడు చెప్పిన మాటలను ఆచరిస్తూ సన్మార్గంలో నడవాలని పలువురు సూచించారు. - సాక్షి, నెట్‌వర్క్



ఖానాపూర్‌లో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఐ మోహన్



నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో..



మామడ: పొన్కల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



కుభీర్‌లో వివేకానందుడి విగ్రహం వద్ద యువత

- భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద అని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో నరేంద్రుడి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.
- జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద సేవా సమితి, నిర్మల్ ట్రాఫిక్ పోలీసులు, డాక్టర్ అప్పాల కావేరి ఫౌండేషన్, బీసీ విద్యార్థి సంఘం, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వివేకానందచౌక్‌లో ఉన్న నరేంద్రుడి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.
- ఖానాపూర్‌లో లారీఅడ్డాలోని వివేకానంద విగ్రహం వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి నిర్వహించారు. ఖానాపూర్ సీఐ మోహన్, శివకుమార్, రాజశేఖర్, ప్రభాకర్, సురేశ్, భూమేశ్ ఉన్నారు.
- లోకేశ్వరం మండలం కిష్టాపూర్ లక్ష్మి నరసింహస్వామి ఆలయ ఆవరణలో నరేంద్రుడి చిత్రపటానికి నివాళులర్పించారు. బీజేపీ సుమన్‌కుమార్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి తదితరులున్నారు.
- లక్ష్మణచాంద మండల కేంద్రంతోపాటు వడ్యాల్‌లో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. లక్ష్మణచాందలో సర్పంచ్ ముత్యంరెడ్డి, గంగాధర్, రాంరెడ్డి, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్‌టౌన్: మాట్లాడుతున్న చైర్మన్ ఈశ్వర్



ముధోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

- సారంగాపూర్ మండలంలోని జామ్, చించోలి(బి), వంజర్, మలక్‌చించోలి, సారంగాపూర్, స్వర్ణ, అడెల్లి, తదితర గ్రామాల్లో వివేకానందుడి జయంతి నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్ తదితరులున్నారు.
- కుంటాల మండలంలోని కల్లూర్, అందాకూర్, విఠాపూర్, ఓలా, లింబా(కే),అంబకంటి, కుంటాల, పెంచికల్‌పాడ్ గ్రామాల్లో వివేకానందుడి జయంతి నిర్వహించారు.
- భైంసా మండలంలోని కామోల్, వానల్‌పాడ్, కుంసర, ఇలేగాం, మిర్జాపూర్, మహాగాం, తిమ్మాపూర్, సుంక్లి గ్రామాల్లో వివేకానందుడి జయంతి నిర్వహించారు.
- కుభీర్‌తోపాటు పల్సి, సొనారి గ్రామాల్లో వివేకానందుడి జయంతి నిర్వహించారు. వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు సతీశ్, విఠల్, నాగేశ్, అనిల్ తదితరులు ఉన్నారు.
- కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు రాజన్న, వెంకటరమణ, సరిత, రమేశ్, పోశెట్టి పాల్గొన్నారు.
- మామడ మండలం పొన్కల్ గ్రామంలో వివేకానందుడి విగ్రహం ఆవిష్కరించారు. హిందూవాహిని జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల హరీశ్, హరీశ్‌కుమార్, సర్పంచ్ భూమేశ్వర్, రాజారెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ ఉన్నారు.



లోకేశ్వరం: కిష్టాపూర్‌లో..

- ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివేకానందుడి జయంతి నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, తాటివార్ రమేశ్, అనిల్ తదితరులున్నారు.



కడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



లక్ష్మణచాంద: వడ్యాల్‌లో..



సారంగపూర్: వంజర్ గ్రామంలో..



కుంటాల: అందాకూర్‌లో గ్రామస్తుల నివాళి

నిర్మల్ ఎమ్మెల్యేకు సన్మానం

ఖానాపూర్: జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని ఖానాపూర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సందుపట్ల శ్రావణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అంతకముందు కొత్త ఓటర్ల కోసం జరిగిన అసెంబ్లీల సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

తానూరు: మండలంలోని బోరిగాం గ్రామంలో రామసేనా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని శివాజీ పటేల్ ప్రారంభించారు. చక్రధర్‌పటేల్, బెల్‌తరోడా సర్పంచ్ గోపా సాయినాథ్, పురుషోత్తం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం తిమ్మాపూర్ ప్రీమియర్లీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను సీఐ నైలు, డీఎల్‌పీఓ శివకృష్ణ ప్రారంభించారు. ఈనెల 16 వరకు ఈ పోటీలు జరుగనున్నాయి. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, రమేశ్, ధర్మాగౌడ్, పండరి, దుబాయ్‌శ్రీను, గంగాధర్ తదితరులు ఉన్నారు.

'హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్'

నిర్మల్‌చైన్‌గేట్: హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మైనారిటీ ఓటు బ్యాంకు రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని బీజేపీ నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరుకాబోమని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో హిందువులు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.

భైంసా పట్టణ నూతన సీఐగా రాజారెడ్డి

భైంసాటౌన్: భైంసా పట్టణ సీఐ ఎల్.శ్రీను బదిలీ అయ్యారు. ఈ మేరకు వారిని బదిలీ చేస్తూ మల్టీజోన్ –1 పోలీస్‌శాఖ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన స్థానంలో జగిత్యాల డీసీఆర్‌బీలో పని చేస్తున్న డి.రాజారెడ్డికి భైంసా సీఐ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

- దస్తురాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు

దస్తురాబాద్: అధికారులు గ్రామాల్లోని సమస్యలు పరిష్కరిస్తూ.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సింగరి కిషన్ అధ్యక్షతన జరిగిన దస్తురాబాద్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు అధికారులపై అధికారం చలాయించడం సరికాదన్నారు. 317 జీవో రద్దు విషయమై సీఎం, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొన్నారు. అంతకముందు అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ రాజునాయక్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భైంసా ఎంపీపీగా అబ్దుల్ రజాక్



వైస్ ఎంపీపీ, ఎంపీపీలను సన్మానిస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్

భైంసారూరల్: భైంసా ఎంపీపీగా అబ్దుల్ రజాక్, వైస్ ఎంపీపీగా నర్సారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి క్రాంతికుమార్ వెల్లడించారు. శుక్రవారం ఎంపీపీ, వైస్‌ఎంపీపీ ఎన్నిక కోసం భైంసా మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల భైంసా ఎంపీపీ కల్పనగణేశ్, వైస్ ఎంపీపీ గంగాధర్ తమ పదవులకు రాజీనామా చేసి జెడ్పీ సీఈఓకు అందించారు. నూతన సభ్యుల ఎన్నికకు ఏర్పాటు చేసిన సమావేశానికి వచ్చిన ఎన్నికల అధికారి సభ్యులతో మాట్లాడారు. ఎంపీపీగా అబ్దుల్ రజాక్‌ను వానల్‌పాడ్ ఎంపీటీసీ కల్పన ప్రతిపాదించగా కోతల్‌గాం ఎంపీటీసీ లక్ష్మి, ఇతర సభ్యులు బలపరిచారు. వైస్ ఎంపీపీగా నర్సారెడ్డిని తిమ్మాపూర్ ఎంపీటీసీ చాకెటి అశోక్ ప్రతిపాదించగా ఎగ్గాం ఎంపీటీసీ గంగాధర్ తోపాటు ఇతర సభ్యులు బలపరిచారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీలను ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి..

నూతన ఎంపీపీ, వైస్‌ఎంపీపీ భైంసా మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ అన్నారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎంపీపీ, వైస్‌ఎంపీపీని సన్మానించారు. అన్ని వర్గాలను కలుపుకుపోతూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని నూతన ఎంపీపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

గ్రామాల్లో ఓటరు నమోదుపై అవగాహన



లోకేశ్వరంలో అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మోతీరాం

లోకేశ్వరం: ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ మోతీరాం అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మోర, లోకేశ్వరం, నగర్ తదితర గ్రామాల్లో మహిళా సంఘం సభ్యులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. అర్హులు ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్, బీఎల్‌వోలు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఓలాలో ఓటరు నమోదుపై తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ అవగాహన కల్పించారు. ఈనెల 1 నాటికి 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ కనీస్ ఫాతిమా, కార్యదర్శి యోగేశ్, బీఎల్వోలు ఫర్జానా, సునీత, సరస్వతి పాల్గొన్నారు.

పొట్టపల్లిలో అదనపు కలెక్టర్ పర్యటన



పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు వీధులను సందర్శించారు. కాలనీలు శుభ్రంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు సర్వీసు రెగ్యులర్ కాకపోవడంతో ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, మండల ప్రత్యేకాధికారి శ్యామ్ రావ్ రాథోడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ నసీరుద్దీన్, ఆర్‌ఐ దేవిక, ఏపీవో ప్రమీల తదితరులున్నారు.

హిందూ వాహిని ఆవిర్భావ వేడుకలు



భైంసాలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

భైంసాటౌన్: పట్టణంలోని సుభాశ్‌నగర్‌లో శుక్రవారం హిందూవాహిని ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. హిందూవాహిని మహిళశాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల రంజిత్ జెండా ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు చరణ్, కార్యకర్తలు నాగేశ్, విఘ్నేష్, శ్రీకాంత్, శ్రీను తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్, సుభాశ్‌నగర్ కాలనీల్లో శుక్రవారం హిందూ వాహిని ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని ధ్వజారోహణ చేయడంతోపాటు భరత మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. దేశసేవే పరమావధిగా ప్రతీ ఒక్కరిని చైతన్యం చేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పడాల రాజశేఖర్, సురేశ్, శ్రీధర్, మనోజ్, సాంకేత్, భీమేశ్, కుంచపు తరుణ్ తదితరులున్నారు.

అభివృద్ధిలో మహిళలే కీలకం

భైంసాటౌన్: కుటుంబ సభ్యులను సన్మార్గంలో నడిపించడం ద్వారా సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. పట్టణంలోని రాహుల్‌నగర్‌లో ప్రజ్ఞా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భైంసా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు బౌద్ధ దమ్మపై పదిరోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన స్టడీ మెటీరియల్ అందజేశారు. ధర్మాజీ చందనే, లక్ష్మణ్ జాడి, సూర్యాదాస్ మహాడే, రాజారాం దాసరి, భీంరావు, సురేశ్ పట్టేరావు, భారతీయ బౌద్ధ మహాసభ కార్యవర్గ సభ్యులు మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



సోఫీనగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

నిర్మల్‌చైన్‌గేట్: మహిళా ప్రతిభకు గుర్తింపు దక్కాలని పీవోడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.లక్ష్మి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పీవోడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం సోఫీనగర్‌లో మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ చైర్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో అనసూయ, సునంద, జమున, గంగవ్వ, రాజవ్వ పాల్గొన్నారు.

చింతల్‌చాందలో..

లక్ష్మణచాంద: మండలంలోని చింతల్‌చాందలో పీఓడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి ఎస్.సునంద, ద్వితీయ బహుమతి జమున.. మ్యూజికల్ చైర్ పోటీల్లో మొదటి బహుమతి రవీనా, ద్వితీయ బహుమతి అర్చన గెలుపొందారు. వీరికి పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి మొదటి బహుమతి అందజేశారు. గంగన్న, రాజన్న, అనసూయ, సునంద, జమున, గంగవ్వ, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరం



అవగాహన కల్పిస్తున్న అధికారులు

తానూరు: గర్భిణులు, కిశోరబాలికలు పౌష్టికాహారం తీసుకుంటేనే రక్తహీనతకు దూరం ఉండొచ్చని మిషన్ శక్తి స్పెషలిస్ట్ జ్యోతి సూచించారు. శుక్రవారం మండలంలోని దాగాం గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కేంద్రం (మిషన్ శక్తి), బేటీ బచావో-బేటీ పడావోలో భాగంగా కిశోర బాలికలకు, బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఆకుకూరలు, కూరగాయలతో ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని.. రోజు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి భోజనం చేయాలని సూచించారు. సర్పంచ్ సావిత్రిబాయి, సిబ్బంది మౌనిక, శైలజ, ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, కార్యదర్శి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

యువ రైతులకు అవగాహన



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

నిర్మల్‌రూరల్: జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వెంగ్వాపేట్‌లో శుక్రవారం కిసాన్ స్ఫూర్తి రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో యువ రైతులకు పలు అంశాలపై శిక్షణనిచ్చారు. మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ మిశ్రమ వ్యవసాయం సాగు పద్ధతులను వివరించారు. జిల్లా ఇండస్ట్రియల్ అధికారి నర్సింహారెడ్డి పరిశ్రమల సబ్సిడీ, పథకాల గురించి అవగాహన కల్పించారు. సూర్య, ఉమేశ్ సబ్సిడీ బ్యాంకు రుణాలు వివరించారు. వెటర్నరీ డాక్టర్ అజయ్, ఆర్గానిక్ ఫార్మర్ శివప్రసాద్, ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ వికాస్‌రెడ్డి, ఫౌండేషన్ టీం సభ్యులు రజినీదేవి, సుమిత్ పాల్గొన్నారు.